# సాక్షి
## పశ్చిమగోదావరి

శనివారం । 11 । నవంబర్ । 2023






### సారాపై సమరం
ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న సారా నిర్మూలనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్య మిస్తోంది. ఎస్ఈబీ ద్వారా కట్టడి చేస్తోంది.
IIలో ▸



### కాపుల అభ్యున్నతికి..
కాపుల అభ్యున్నతికి కృషి చేసే రాజకీయ పార్టీకే అనుకూలంగా ఉంటామని ఉమ్మడి జిల్లా కాపునాడు అధ్యక్షుడు అన్నారు.
IIలో ▸



### జగనన్నకు చెబుదాం
జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని నరసాపురం ఆర్డీఓ అన్నారు.
IIలో ▸

## న్యూస్‌రీల్

### అర్హులందరికీ సంక్షేమం



ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: నవరత్నాలుతో రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో కరుగోరిమిల్లిలోని కండెల్లివారిపేటకు చెందిన పేదలకు ఆయన ఇళ్ల పట్టాలు అందజేశారు. ప్రతి కుటుంబానికీ సంక్షేమాన్ని అందిస్తూ సీఎం జగన్‌కు అండగా నిలిచారన్నారు. గత టీడీపీ హయాంలో ఇళ్ల స్థలాలకు కనీసం సెంటు భూమిని కూడా సేకరించలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల స్థలాలు అందిస్తుంటే ఓర్వలేక టీడీపీ అడ్డంకులు సృష్టించిందన్నారు. గ్రామ ఇన్‌చార్జి ముత్యాల నాగేశ్వరరావు, గ్రామ కన్వీనర్ పిల్లి రుద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్ధాంతంలో ముస్లింల కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అన్నారు.

### పాస్‌పోర్టుకు సర్వర్ తంటా



రోడ్డుపై వేచి ఉన్న దరఖాస్తుదారులు

సాక్షి, భీమవరం: పట్టణంలోని పాస్‌పోర్టు సేవా కేంద్రం వద్ద శుక్రవారం సర్వర్ పనిచేయకపోవడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడ్డారు. పలువురికి శుక్రవారం అపాయింట్‌మెంట్ రాగా ఇక్కడకు వచ్చారు. అయితే సర్వర్ పనిచేయకపోవడంతో కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన వారు రోడ్డుపై వేచి చూడాల్సి వచ్చింది. తమకు మరోసారి అపాయింట్‌మెంట్ వస్తుందని పాస్‌పోర్టు కార్యాలయ అధికారులు చెప్పారని దరఖాస్తుదారులు అన్నారు. పాస్‌పోర్టు కార్యాలయంతో పాటు మీసేవా కేంద్రాల వద్ద కూడా సర్వర్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

### బస్సు ఢీకొని వ్యక్తి మృతి



కాజా శ్రీనివాసరావు మృతదేహం

వీరవాసరం: వీరవాసరం టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా నరసాపురం నుంచి భీమవరం వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొని మోటార్ సైక్లిస్ట్ దుర్మరణం పాలయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పి.రమేష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. వీరవాసరం నుంచి తిల్లపూడి కాజా శ్రీనివాసరావు (52) మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. వీరవాసరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో ఘటనా స్థలం వద్ద అతడిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాల పాలైన శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించామని ఎస్సై రమేష్ చెప్పారు.

### 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లావ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో ఈనెల 14 నుంచి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చీర్ల పద్మశ్రీ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారోత్సవాల వాల్ పోస్టర్లు, ప్రచార కరపత్రాలు, బ్యానర్లను ఆమె ఆవిష్కరించారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడు వై.నరసింహారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు పాల్గొన్నారు.

### ఇద్దరు విద్యార్థుల సస్పెన్షన్
దెందులూరు: గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కొట్లాట జరిగిన విషయంలో డీఈఓ శ్యామ్‌సుందర్ ఇద్దరు విద్యార్థులను వారం రోజులపాటు సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశామని హెచ్ఎం తెలిపారు.

# నేత్రపర్వం.. ధర్మ ప్రచారోత్సవం



శ్రీవారి వేషధారణలో

### ద్వారకాతిరుమలలో వేడుక

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి క్షేత్రంలో ధర్మప్రచార మాసోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు, దేవదాయ శాఖ కమిషనర్ రాము సత్యనారాయణ స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు శ్రీవారి మెమెంటోలను అందించారు. అనంతరం కొండపైన శివాలయం వద్ద రూ.3.35 కోట్ల వ్యయంతో చేపట్టిన ఐదు అంతస్తుల రాజగోపురం నిర్మాణానికి, రూ.1.30 కోట్ల వ్యయంతో చేపట్టిన రూఫ్ షెడ్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపనలు చేశారు. రూ.5.32 కోట్లతో నిర్మించిన మెగావాట్ సోలార్ ప్లాంట్, రూ.10.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అనివేటి మండపం ఫేజ్-2 పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఆ తర్వాత అనివేటి మండపంలో ధర్మప్రచార మాసోత్సవాలను ప్రారంభించి, ధార్మిక సభను నిర్వహించారు. మాసోత్సవాల బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించి సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ తూర్పు ప్రాంతంలో ధర్మప్రచార రథం వద్ద పూజలు జరిపి యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. దీంతో ధర్మప్రచార రథం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణలు, కళాకారుల ప్రదర్శనలు, కోలాట భజనలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ క్షేత్ర పురవీధులకు పయనమైంది. అడుగడుగునా భక్తులు నీరాజనాలు అర్పించారు. దేవదాయశాఖ డీసీ విజయరాజు, ఆర్‌జేసీ సురేష్‌బాబు, ఏసీ రంగారావు (ఏలూరు), ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు తొమ్మండ్రు రమేష్, తాతా శ్రీనివాసరావు, కొట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు



మహిళల కోలాట భజనలు



శ్రీవారి ధర్మప్రచార రథయాత్ర

## బాలల గృహాలకు లైసెన్స్ తప్పనిసరి



సమావేశం నిర్వహిస్తున్న నోడల్ అధికారి

ఏలూరు (టూటౌన్): జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న బాలల గృహాలకు లైసెన్సులు తప్పనిసరి అని, లైసెన్స్ గడువు పూర్తయితే తప్పనిసరిగా రెన్యూవల్ చేయించుకోవాలని నోడల్ అధికారి డి.దుర్గాప్రసాద్ కోరారు. స్థానిక డీసీపీఓ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం, జువైనల్ శాఖ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు అనుమతులు లేకుండా గృహాలు నిర్వహిస్తున్న వారు తమ గృహాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకొచ్చి వాటి నిర్వహణలో లోపాలు లేకుండా ఉండేలా లైసెన్స్ కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గతంలో 106 గృహాలు ఉండగా ఏలూరు జిల్లా పరిధిలో 46 హోమ్‌లు ఉన్నట్లు చెప్పారు. కోవిడ్ సమయంలో పలు హోమ్‌లు మూసివేశారని, మరలా ఎలాంటి సమాచారం లేకుండా హోమ్‌లు నిర్వహిస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దీనికి సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. కమిటీ సభ్యులు డీసీపీఓ సూర్యచక్రవేణి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ రిబ్కారాణి, ఆర్.రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌తోనే సంక్షేమాంధ్ర

### చేసిన మేలును వివరిస్తూ..
- జిల్లాలో ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'
- కలెక్టర్ పర్యవేక్షణలో ప్రత్యేకాధికారుల నిర్వహణ
- ఇంటింటా పథకాల లబ్ధిని వివరిస్తున్న వైనం
- సచివాలయాల వద్ద కార్యక్రమాలు
- ఈనెల 23 వరకు షెడ్యూల్ ఖరారు



యలమంచిలి సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు

భీమవరం (ప్రకాశంచౌక్): ఓ వైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి.. ప్రజల జీవన ప్రమాణాల్లో వచ్చిన మార్పులు.. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పాలన.. అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా అందిస్తున్న పథకాలు.. వాగ్దానాలను నూరు శాతం అమలుచేయడంతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనత సాధించారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వల్ల సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతున్నాయి. వీటిని లబ్ధిదారులకు, ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం, చేసిన మేలు చెప్పడం, చేసే మంచి వివరించేందుకు ప్రభుత్వం 'వై ఏపీ నీడ్స్ జగన్' (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తొలిరోజు గురువారం జిల్లావ్యాప్తంగా 25 సచివాలయాల్లో, శుక్రవారం మరో 25 సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 23వ తేదీ వరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల్లో నిర్వహించేలా అధికారులు షెడ్యూల్ ఖరారు చేశారు. ఆయా సచివాలయాల వద్ద జరుగుతున్న సభల్లో ప్రజలకు జరిగిన మేలును పార్టీ నాయకులు తెలియజేస్తున్నారు. పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను కలిసి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకుని ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలనేది వివరిస్తున్నారు.

**ఇంటింటా లబ్ధిని వివరిస్తూ..**
కలెక్టర్ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈఓపీఆర్డీలు, పట్టణ ప్రాంతంలో అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, గెజిటెడ్ అధికారులు నోడల్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు. వీరి పర్యవేక్షణలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో అందించిన లబ్ధిని వివరిస్తూ సచివాలయాల వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనేలా చూస్తారు. సంక్షేమ పథకాలకు సంబంధించి సచివాలయాల వద్ద హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తారు.

### కార్యక్రమం షెడ్యూల్

| తేదీ | సచివాలయాలు | తేదీ | సచివాలయాలు |
|---|---|---|---|
| ఈనెల 14 | 26 | ఈనెల 20 | 25 |
| ఈనెల 15 | 24 | ఈనెల 21 | 25 |
| ఈనెల 16 | 23 | ఈనెల 22 | 25 |
| ఈనెల 17 | 25 | ఈనెల 23 | 25 |

### ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ



జిల్లాలో ఈనెల 23 వరకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ప్రతి సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఇప్పటివరకూ ప్రభుత్వం నుంచి ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, ఖర్చు చేసిన నిధులు తెలియజేస్తూ సచివాలయ పరిధిలో బోర్డులు, హోర్డింగులు ఏర్పాటుచేస్తాం. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుంది. తొలిరోజు 25 సచివాలయాల్లో విజయవంతంగా నిర్వహించాం.

– పి.ప్రశాంతి, కలెక్టర్

### జిల్లాలో పథకాల లబ్ధి
(2019 నుంచి ఇప్పటివరకు)

| పథకం | లబ్ధిదారుల సంఖ్య | మొత్తం (రూ.లలో) |
|---|---|---|
| అమ్మఒడి | 2,46,525 | 597,62,74,179 |
| వసతి దీవెన | 59,871 | 80,70,62,644 |
| విద్యా దీవెన | 67,937 | 119,64,71,835 |
| విదేశీ విద్యా దీవెన | 147 | 48,03,777 |
| రైతు భరోసా | 2,25,883 | 282,59,49,752 |
| సున్నావడ్డీ పంట రుణాలు | 2,64,719 | 14,02,58,339 |
| ఉచిత పంటల బీమా | 4,08,244 | 209,15,21,934 |
| ఇన్‌పుట్ సబ్సిడీ | 42,962 | 29,51,27,141 |
| మత్స్యకార భరోసా | 1,519 | 1,57,66,500 |
| వైఎస్సార్ సున్నావడ్డీ | 11,65,513 | 110,51,44,744 |
| పెన్షన్ కానుక | 6,63,121 | 1156,76,46,767 |
| చేయూత | 1,05,779 | 234,71,86,341 |
| ఆసరా | 72,59,074 | 487,79,10,018 |
| వైఎస్సార్ బీమా | 1,58,145 | 17,29,96,060 |
| కాపు నేస్తం | 2,24,286 | 79,40,30,262 |
| నేతన్న నేస్తం | 2,052 | 10,98,75,000 |
| జగనన్న చేదోడు | 12,593 | 13,54,37,000 |
| లా నేస్తం | 57 | 15,70,000 |
| వాహన మిత్ర | 13,201 | 16,85,81,001 |
| ఆరోగ్య ఆసరా | 48,025 | 13,25,05,682 |
| ఎంఎస్ఎంఈ | 102 | 28,76,182 |
| అగ్రిగోల్డ్ బాధితులు | 4,95,291 | 4,37,62,557 |
| అర్చకులు, ఇమామ్, పాస్టర్లు | 3,654 | 1,00,95,786 |
| ప్రత్యేక కోవిడ్ సాయం | 16,51,736 | 21,50,65,064 |
| ఈబీసీ నేస్తం | 12,286 | 19,02,77,589 |
| ఆరోగ్యశ్రీ | 80,18,034 | 61,76,36,195 |
| కల్యాణమస్తు, షాదీతోఫా | 1,55,410 | 2,79,97,504 |
| జగనన్న తోడు | 15,32,140 | 28,75,99,514 |
| జగనన్న గోరుముద్ద | 18,48,016 | 9,88,43,801 |
| సంపూర్ణ పోషణ | 5,60,848 | 25,90,44,333 |
| విద్యాకానుక | 3,44,371 | 25,03,75,305 |
| కంటి వెలుగు | 1,87,861 | 26,43,509 |
| విద్యార్థులకు ట్యాబ్‌లు | 1,68,706 | 6,60,69,758 |

## సీఎం జగన్‌తోనే సంక్షేమ పథం

### చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురంలో పథకాలను వివరిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం/నరసాపురం రూరల్: రాష్ట్రంలో మహిళలు, వృద్ధులు, రైతులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు పెద్దఎత్తున అమలు కావాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 19వ వార్డు, నరసాపురం మండలం సీతారాంపురం సౌత్ గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను వివరించారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నరసాపురంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వశిష్ట వంతెన, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్, ఆక్వా యూనివర్సిటీ లాంటి ప్రాజెక్టులను మంజూరు చేశారన్నారు. ఈ పనులన్నీ త్వరితగతిన పూర్తికావాలంటే జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. సీతారాంపురం సౌత్ గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.40 కోట్లు వెచ్చించారన్నారు. రుస్తుంబాద గ్రామంలో రాత్రి పల్లెనిద్ర చేసిన ఆయన ఉదయం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా యడ్లపల్లివారితోట, గ్రేస్‌నగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమాలను వివరించారు. అలాగే మొగల్తూరు మండలంలోని కాళీపట్నం తూర్పు గ్రామ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అభివృద్ధి, సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి పనులకు రూ.21.11 కోట్లు వెచ్చించామన్నారు.

## 25 నుంచి టిడ్కో ఇళ్ల పంపిణీ

### ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



భీమవరంలో అధికారులతో సమీక్షిస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో మిగిలిన 6,368 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను పంపిణీకి సంబంధించి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం టిడ్కో ఉన్నత అధికారులు, కాంట్రాక్టు సంస్థ అధికారులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 8,368 మంది లబ్ధిదారులకు ఇప్పటికే 2 వేల గృహాలను అందించామన్నారు. మిగిలిన ఇళ్లను ఈనెల 25 నుంచి పలు విడతల్లో పంపిణీ చేస్తామన్నారు. 25న 960 మందికి, వచ్చేనెల 10న 640 మందికి, వచ్చేనెల 30న 2,048 మందికి, వచ్చే ఏడాది జనవరి 15న 1,376 మందికి, జనవరి 31న 1,344 మందికి టిడ్కో ఇళ్లు పంపిణీ చేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడ్కో ఇళ్ల కాంట్రాక్ట్ సంస్థకు ఒక్క రూపాయి కూడా బకాయి లేదని, సంస్థ కావాలనే అసత్య ప్రచారం చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భీమవరం నియోజకవర్గం ఆదర్శంగా ఉందన్నారు. టిడ్కో గృహాల్లో నివసిస్తున్న ప్రజలు వాడిన నీటిని శుద్ధి చేసే ఎస్‌టీపీ ట్యాంక్ పనులు త్వరలోనే ముగుస్తాయన్నారు. టిడ్కో లబ్ధిదారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పన జాప్యం జరిగితే సహించమని కాంట్రాక్ట్ సంస్థ అధికారులను హెచ్చరించారు. 95 శాతం పూర్తయిన ఇళ్లకు ఫినిషింగ్ వర్క్ ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. త్వరలోనే మూడు మంచినీటి రిజర్వాయర్లు వినియోగంలోకి వస్తాయన్నారు. ప్రస్తుతం ప్రజలకు కోటి లీటర్ల తాగునీటిని పంపిణీ చేస్తున్నామని, 2.70 కోట్ల లీటర్ల తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్యామల, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వామినాయుడు, కాంట్రాక్టు సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

### పోలీసులు దృఢంగా ఉండాలి



పోలీసు పరేడ్‌లో మాట్లాడుతున్న ఎస్పీ

సాక్షి, భీమవరం: భీమవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం సివిల్, ఏఆర్, హోం గార్డ్ పోలీస్ సిబ్బందికి పరేడ్, లాఠీ డ్రిల్ నిర్వహించారు. పరేడ్‌ను పర్యవేక్షించిన ఎస్పీ యు.రవిప్రకాష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది నిత్యం శారీరక, మానసిక దృఢత్వం కలిగి ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారన్నారు. వ్యాయామం, యోగా ద్వారా ఆరోగ్యపరంగా దృఢంగా ఉంటారన్నారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా పోలీస్ ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం సిబ్బంది సంక్షేమ దివస్‌ను నిర్వహిస్తున్నామని శాఖాపరమైన అంశాల్లో సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### ఈనెల 17న నూజివీడు రాక



సభావేదిక స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

నూజివీడు: నూజివీడులో ఈనెల 17న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి, ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి శుక్రవారం సభాస్థలి, హెలీప్యాడ్ కోసం స్థలాలను పరిశీలించారు. విస్సన్నపేట రోడ్డులోని మామిడి పరిశోధనాస్థానం పక్కన ఉన్న 40 ఎకరాల జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ స్థలాన్ని పరిశీలించి ఇక్కడ సభావేదిక, గురుకుల పాఠశాల పక్కన మైదానంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మైలవరం రోడ్డులోని పెట్రోల్ బంకు సమీపంలో హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు పనులు యుద్ధప్రాతిపదికన నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక ఏర్పాటు చేసే జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ స్థలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే ప్రతాప్ సూచించారు. సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్, తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు, ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము ఉన్నారు.

**జేసీ సమీక్ష :** సీఎం పర్యటన నేపథ్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లా, డివిజనల్ అధికారులతో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి సమావేశం నిర్వహించారు. పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పనులకు సంబంధించి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

# సారాపై సమరం

- ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఎస్ఈబీ విస్తృత దాడులు
- మద్యం, సారా, గంజాయి రవాణాపై ఉక్కుపాదం
- కోడిపందేలు, జూదం, బెల్టుషాపుల కట్టడికీ చర్యలు

సాక్షిప్రతినిధి, ఏలూరు : రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే కాక ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న సారా నిర్మూలనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందుకోసం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) అనే శాఖను ఏర్పాటు చేసి సారా, గంజాయి, మత్తు పదార్థాలు, జూదం, మద్యం అక్రమ రవాణాను కట్టడి చేస్తోంది. ప్రజలను ఓవైపు చైతన్యవంతులను చేస్తూనే మరోపక్క అసాంఘిక శక్తులను నిర్వీర్యం చేసే దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఏలూరు జిల్లాలో ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు సమర్థవంతమైన సేవలను అందిస్తూ ప్రజల మన్నన పొందుతోంది.

- ఏలూరు జిల్లా పెదవేగి మండలంలో ఇటీవల భారీఎత్తున నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరంపై ఎస్ఈబీ దాడులు చేసింది. రోజుకో గ్రామంలో కోడిపందేలు ఆడేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకున్నారు. అత్యంత రహస్యంగా ఇతర జిల్లాలకు చెందిన బడాబాబులు కోడిపందేలకు వచ్చేలా ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నారు. కానీ ఎస్ఈబీ అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు పర్యవేక్షణలో ఎస్ఈబీ అధికారులు పక్కా స్కెచ్‌తో కోడిపందేల ఆటకట్టించారు. ఈ దాడిలో ఏకంగా 40 ఖరీదైన కార్లు, 80కి పైగా మోటారు సైకిళ్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు.
- ఏలూరు నగరంలో పత్తేబాద, కొత్తపేట, తంగెళ్లమూడి తదితర ప్రాంతాల్లోనూ గుట్టుచప్పుడు కాకుండా పోలీసుల కళ్లుగప్పి నిర్వహిస్తున్న జూదం, క్రికెట్ బెట్టింగ్ ముఠాలను ఎస్ఈబీ అధికారులు పట్టుకున్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాలతో ఎస్ఈబీ అధికారులు జూదరులకు చెక్ పెట్టారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు పోలీస్ సిబ్బందిపైనా వేటు వేశారు.

**ప్రజారోగ్యానికి హాని**

ఏలూరు జిల్లాలో సారా తయారీ, రవాణా, విక్రయాలపై ఎస్ఈబీ ప్రత్యేక నిఘా ఉంచింది. గతంతో పోల్చితే సారా తయారీ గ్రామాలను గణనీయంగా తగ్గించగా, పూర్తిస్థాయిలో సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తోంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్న సారాపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. కఠినమైన ఆంక్షలతో ప్రజలను వాటి నుంచి దూరం చేసేందుకు అధికారులు నిత్యం శ్రమిస్తున్నారు.

**రాష్ట్రంలోనే బెస్ట్ అవార్డు**

సారా నిర్మూలన, ప్రజలను చైతన్యవంతులను చేయటం, కేసుల నమోదులో రాష్ట్రంలో ఏలూరు జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సత్తా చాటింది. నిరంతరం సారా, గంజాయి, మత్తు పదార్థాలు వంటివాటిని నిరోధించేలా చర్యలు తీసుకోవటంతో ఉత్తమ స్థాయిలో ప్రతిభను చాటుకుంది. దీంతో ఎస్ఈబీ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ చేతులమీదుగా ఎస్ఈబీ అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అవార్డును సైతం అందుకున్నారు.



జిల్లాలో సారాను ధ్వంసం చేస్తున్న అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు




ఎస్ఈబీ కమిషనర్ రవిశంకర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఎస్ఈబీ అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు

### జిల్లాలో ఎస్ఈబీ దాడుల వివరాలు

| వివరం | నమోదైన కేసులు | అరెస్టు అయినవారు | స్వాధీనం చేసుకున్నవి |
|---|---|---|---|
| ఐడీ లిక్కర్ | 678 | 730 | 4,542 లీటర్ల సీజ్ |
| బెల్లపు ఊట | 64 | 63 | 61 వేల లీటర్ల ధ్వంసం |
| బెల్ట్‌షాపులు | 221 | 225 | 410 లీటర్ల మద్యం |
| గ్యాంబ్లింగ్ | 61 | 359 | 110 వాహనాలు, రూ.21.33 లక్షల సీజ్ |
| ఎన్‌డీపీఎల్ | 95 | 102 | 1,076 లీటర్ల మద్యం |
| గంజాయి | 25 | 60 | 450 కిలోల గంజాయి |
| మొత్తం | 1,144 | 1,539 | |

### అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తాం



ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేవి, సమాజానికి చేటు తెచ్చే వాటిపై నిత్యం యుద్ధం చేస్తూనే ఉంటాం. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉంది. సారా నిర్మూలన మాత్రమే కాదు గంజాయి, అక్రమ మద్యం రవాణా మాఫియాను అడ్డుకుంటాం. మరో సామాజిక రుగ్మతగా మారిన పేకాట, కోడిపందేలు, క్రికెట్ బెట్టింగ్‌లపై జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి ఆదేశాలతో ప్రత్యేక నిఘా ఉంచాం. ఇప్పటికే జిల్లాలో నిత్యం దాడులు చేస్తూ జూదరులను, బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేస్తున్నారు. సమాజహితం కానిది ఏదైనా వదిలే ప్రసక్తే లేదు. అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం.

– నక్కా సూర్యచంద్రరావు, ఎస్ఈబీ అదనపు ఎస్పీ, ఏలూరు జిల్లా

# కాపుల అభ్యున్నతికి కృషి చేసే పార్టీకే మద్దతు

**ఉమ్మడి జిల్లా కాపు నేతల సమావేశం తీర్మానం**



ద్వారకాతిరుమల కాపు కల్యాణ మండపంలో మాట్లాడుతున్న కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకటరాయుడు

ద్వారకాతిరుమల: భవిష్యత్తులో కాపుల అభ్యున్నతికి, కాపుల చిరకాల కోర్కెలను తీర్చేందుకు కృషి చేసే రాజకీయ పార్టీకే అనుకూలంగా ఉంటామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాపునాడు అధ్యక్షుడు చినమిల్లి వెంకటరాయుడు అన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర శ్రీకృష్ణ దేవరాయ కాపు కల్యాణ మండపంలో జిల్లాలోని కాపునాడు మండల, పట్టణ ప్రతినిధుల సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా చినమిల్లి, కాపునాడు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఆకుల రామకృష్ణ, కాపు నాడు రాష్ట్ర కార్యదర్శి ఆరేటి ప్రకాష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో చినమిల్లి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా కాపుల అభ్యున్నతికి కాపునాడు కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తు కార్యక్రమాల్లో పార్టీలకు అతీతంగా కాపులు ప్రయాణించాలన్నారు. కాపు రిజర్వేషన్ల విషయంలో ఎన్నికల ముందు గత పార్టీలు వాగ్దానాలు చేయడం, ఆ తరువాత వాటిని విస్మరించడాన్ని కాపులు ఖండిస్తున్నారన్నారు. అనంతరం ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై, గతంలో జరిగిన ఉద్యమాలు, రిజర్వేషన్లు, రాజ్యాధికార అంశాలపై సమావేశంలో క్షుణ్ణంగా చర్చించామన్నారు. కాపు ప్రయోజనాలే కాపు జేఏసీ పరమావధిగా ఉండాలని నిర్ణయించామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాపులకు ప్రాధాన్యతనిచ్చే పార్టీకే మద్దతు ఇవ్వాలని కాపు జేఏసీ నిర్ణయించిందన్నారు. ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ చినమిల్లి వెంకటరాయుడి చొరవతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాపులు ఎలా లబ్ధి పొందాలి, కాపులకు ఏ పార్టీ మేలు చేస్తుంది అనే అంశాలను పరిశీలించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో కాపు నేతలు జట్టి గురునాథరావు, మాకా శ్రీనివాసరావు, రెడ్డిపల్లి సత్యన్నారాయణ, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, బేతు కృష్ణారావు, వేమన శ్రీను, ఉద్దటి రామాంజనేయులు, గొంటెటి ఈశ్వర ప్రసాద్, అద్దాల అనంత్‌బాబు, అచ్యుత శ్రీనివాస్, చింతలపూడి చంటి తదితరులున్నారు.





# ప్రజారోగ్యానికి పెద్దపీట

**భీమవరం ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళలకు క్యాన్సర్ పరీక్ష కేంద్రం**



భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం ప్రకాశంచౌక్ : రాష్ట్రంలో ప్రజా ఆరోగ్యానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళలకు క్యాన్సర్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే మహిళలకు క్యాన్సర్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రంలో మహిళలకు గర్భాశయ ముఖ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ పరీక్షలు చేసి రోగ నిర్ధారణకు చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మంజూరు చేయించి ఆసుపత్రి నిర్మాణానికి తమ కుటుంబం నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇచ్చిందన్నారు. వంద పడకల ఆసుపత్రి వినియోగంలోకి వచ్చిన వెంటనే, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని తల్లి బిడ్డల ఆసుపత్రిగా మార్చుతామని అన్నారు. ఈ ఆస్పత్రిలో జిల్లాలోనే ఎక్కువ శాతం డెలివరీలు నమోదు అవుతున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 3,500కి పైగానే వ్యాధులకు విస్తరింపచేశారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరాస్వామి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పర్తి వీర రాఘవులు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ గోవిందబాబు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ విజయ్, డాక్టర్ సిహెచ్ నాయుడు, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం వినతులు సకాలంలో పరిష్కారం



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో ఎం.అచ్యుత అంబరీష్

నరసాపురం రూరల్: జగనన్నకు చెబుదాం (స్పందన) వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, శాశ్వత పరిష్కారం చూపాలని ఆర్డీఓ ఎం.అచ్యుత అంబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక గ్రీవెన్స్ మండలస్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి ఫిర్యాదుదారులకు చక్కని పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో 38 ఫిర్యాదులు అందాయి.

# ఆర్థిక క్రమశిక్షణతో సహకార సంఘాలు బలోపేతం

**సహకార సంఘాల స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎస్‌టీ శ్రీనివాస్**



పోడూరు: ఆర్థిక క్రమశిక్షణతో సహకార సంఘాలు మరింత బలోపేతమవుతాయని సహకార సంఘాల స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎస్‌టి. శ్రీనివాస్ అన్నారు. కేంద్ర సహకార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిన్నూరు సొసైటీలో పాలకొల్లు, యలమంచిలి, నరసాపురం, మొగల్తూరు డీసీసీబీ బ్రాంచీల పరిధిలో సహకార సంఘాల అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సిబ్బంది సమన్వయంతో సేవలందించడం ద్వారా సభ్యులకు నాణ్యమైన సేవలు అందించగలమన్నారు. నష్టాల్లో ఉన్న సహకార సంఘాల సభ్యుల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరుల అంచనాతో క్రమబద్ధమైన వ్యాపార అభివృద్ధి, విస్తరణ ప్రణాళికను రూపొందించుకోవడం ద్వారా అభివృద్ధి సాధించాలన్నారు. జిన్నూరు సొసైటీ అధ్యక్షుడు డీటీడీసీ బాబు మాట్లాడుతూ తమ సొసైటీ సభ్యులు, సిబ్బంది కృషితో గత నాలుగేళ్లుగా నూరుశాతం వసూళ్లు సాధిస్తున్నామన్నారు. సొసైటీ గొడౌన్ నిర్మాణం నిమిత్తం తన సొంతస్థలం దాదాపుగా 12 సెంట్లు సొసైటీకి విరాళంగా ఇచ్చినట్లు వివరించారు. ఎస్ఎల్‌డీఓ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సహకార సంఘాల వ్యవస్థపై పీహెచ్‌డీ చేసిన స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ సలహాలు, సూచనలు పాటించడం ద్వారా సహకార సంఘాలు తమ వ్యాపార అభివృద్ధి, విస్తరణ, రుణ వసూళ్లలో పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆడిటర్‌లు జె.వెంకటేశ్వరరావు, విజయశ్రీ, ఆనందరాజు, జిన్నూరు సొసైటీ సీఈఓ పెచ్చెట్టి రామకృష్ణ, సహకార సంఘాల అధ్యక్షులు, సీఈఓలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



దుర్గారావు మృతదేహం

గణపవరం: కళాశాల నుంచి ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. గణపవరం ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరం మండలం వరదరాజపురం గ్రామానికి చెందిన మన్నే వెంకటదుర్గారావు (18) పెంటపాడులోని గోయెంకాలో ఇంటర్ చదువుతున్నాడు. ఈ నెల 9 రాత్రి కళాశాల నుంచి ఇంటికి వస్తుండగా పిప్పర కల్యాణమండపం వద్ద మరో మోటార్ సైకిలిస్టు వేగంగా వచ్చి ఢీకొనడంతో దుర్గారావు తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు.

## క్లుప్తంగా

### కోర్టు విధుల బహిష్కరణ



బార్ అసోసియేషన్ భవనం వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): జంగారెడ్డిగూడేనికి చెందిన న్యాయవాది బి.శ్యామ్‌బాబుపై జరిగిన అమానుష దాడి పట్ల తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించి, నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షులు కొవ్వూరి అప్పిరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదిపై దాడి చేసిన వారిపై చట్టప్రకారం పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. సెక్రటరీ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు తోట మురళీ, కోశాధికారి కె.ప్రసాద్, మహిళా సెక్రటరీ ఎం.గీతారెడ్డి పాల్గొన్నారు.

### వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని 6,11 వార్డులలో వేంచేసియున్న దానేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జంట విగ్రహ ప్రతిష్ఠ అత్యంత వైభవంగా చేశారు. వేద పండితులు కుంకుమ పూజలు చేశారు. హోమాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కట్టా నాగరాజు, చెన్నూరి రాజేష్, తూటారపు చంటీ, జీళ్ల శివాజీ, కాళ్ల గోపి, తంగేళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### మానవత ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్



ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

పెంటపాడు: మండలంఓలని కె. పెంటపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కేరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెంటపాడు ఎంఈఓ టీవీ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మానవత ఉమ్మడి జిల్లా చైర్మన్, పూర్వపు ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ తాడేపల్లి మోహనరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చోడగిరి పెదబాబు, మల్లెల వెంకటస్వామి, హెచ్ఎం వీవీ ఆర్ఎస్ కృష్ణ, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, శ్రీనివాసరెడ్డి, సత్యేంద్రకుమార్, ఉమశ్రీ, అపర్ణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.


### వై ఏపీ నీడ్స్ జగన్ షెడ్యూల్ ఇలా

పెంటపాడు: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబోయే గ్రామ సభలలో ప్రజలు తప్పక పాల్గొనాలని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కైగాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఈ నెల 14 నుంచి 23 వరకూ నిర్వహించే గ్రామాల షెడ్యూల్‌ను ఆయన విడుదల చేశారు. 14న దర్శిపర్రు, 15న ముదునూరు, 16న ఆకుతీగపాడు, 17న వల్లూరుపల్లి, 20న పరిమెళ్ల, 21 రాచర్ల, 22 జట్లపాలెం, 23న మౌంజీపాడు గ్రామాల్లో జరిగే కార్యక్రమాలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు తప్పక పాల్గొనాలని కైగాల కోరారు.

### ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): విద్యార్థి మరణానికి కారణమైన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మెరిపో జాన్‌రాజు, సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం నాయకులు ఆర్డీఓ చెన్నయ్యకు మరణానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ప్రైవేట్ స్కూట్ యాజమాన్యం స్పందించి రహదారికి మరమతులు చేయించాలని కోరారు.

### జాతీయ సదస్సు పోస్టర్ ప్రదర్శనలో ద్వితీయ బహుమతి



విద్యార్థినులను అభినందిస్తున్న నన్నయ్య ఫార్మసీ విభాగం అధిపతులు

తాడేపల్లిగూడెం: ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం ఫార్మసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జాతీయ సదస్సు పోస్టర్ ప్రదర్శనలో ద్వితీయ బహుమతి సాధించారు. విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థులు శిరీష, హైందవి, కీర్తిలు కేజీఆర్ఎల్ (భీమవరం)లో జరిగిన సదస్సులో ఫార్మసిస్టుల పాత్రపై పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. క్యాంపస్ ప్రిన్సిపల్ టి.అశోక్, కోఆర్డినేటర్ లిఖిత విజేతలకు అభినందనలు తెలిపారు.

# పేదల భవిష్యత్ కోసం జగనే కావాలి



తణుకు టౌన్: తేతలిలో మాట్లాడుతున్న బోడపాటి వీర్రాజు



అత్తిలి: బ్రోచర్‌లను అందజేస్తున్న నాయకులు



తాడేపల్లిగూడెం రూరల్: కుంచనపల్లిలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ సంపత్ కుమార్



పెంటపాడు: కె. పెంటపాడులో కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాడేపల్లిగూడెం అర్బన్: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తణుకు టౌన్: వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో పేదల పిల్లల భవిష్యత్ కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని తణుకు ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి చెప్పారు. శుక్రవారం సాయంత్రం తణుకు పట్టణం 15వ వార్డు వీరభద్రపురంలో నిర్వహించిన ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..₹ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ సచివాలయాల కన్వీనర్ ఇందుగపల్లి బలరామకృష్ణ అధ్యక్షత వహించగా, కృష్ణవేణి మాట్లాడుతూ పేదల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాడు నేడు కార్యక్రమంలో అభివృద్ధి చేసి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన అందిస్తున్న జగనన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కావాలని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పట్టణ ఉపాధ్యక్షుడు సుద్దుల పాండు, జిల్లా ఆసుపత్రి కమిటీ సభ్యుడు కుడిపూడి చంద్రరావు, నాయకులు పాల్గొన్నారు.

**క్యాలెండర్ ప్రకారం పథకాలు**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంక్షేమానికి క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు చెప్పారు. శుక్రవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం తేతలి 2వ సచివాలయం వద్ద నిర్వహించిన ×ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎంపీపీ రుద్ర ధనరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గారపాటి పద్మజ, మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేష్, ఎంపీటీసీ వీరవల్లి లక్ష్మి, ఉప సర్పంచ్ సూర్య ప్రకాశరాజు, సచివాలయ కన్వీనర్లు నక్కా వెంకటేశ్వర్లు, వీరవల్లి పూర్ణ, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి జగనే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. పథకాలపై అవగాహన కల్పించారు.

**సంక్షేమ పాలన కొనసాగాలంటే..**

అత్తిలి: కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికం, పారదర్శకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు భవిష్యత్‌లో కొనసాగాలంటే రాష్ట్రానికి సీఎంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే కొనసాగాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి-2 గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం సాయంత్రం ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, అనేక సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో శాశ్వతమైన అభివృద్ధి పనులను చేపడుతూ మంచిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. ఎంపీపీ మక్కా సూర్యనారాయణ మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిని మరపించేలా ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విప్లవాత్మక పాలన అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి కుటుంబానికి పార్టీ శ్రేణులు వివరించాలన్నారు. ముందుగా పార్టీ జెండాను సత్యనారాయణ ఎగురవేసారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లు, గృహసారధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బ్రోచర్‌లను అందజేశారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీప్రసాద్, సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు ఒక గజదొంగ...!**

తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులను స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట మోసగించిన గజదొంగ చంద్రబాబు అని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని కుంచనపల్లి సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి ఎం.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ 2019లో అధికారం చేపట్టిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుంచనపల్లి గ్రామానికి రూ.27.60కోట్లు పైబడి నిధులు మంజూరు చేసి, అభివృద్ధి చేశారన్నారు. యువ నాయకుడు కొట్టు విశాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్ని తమ కుటుంబ సభ్యులుగా భావించి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న వ్యక్తి జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరేంద్రకుమార్, సొసైటీ చైర్మన్లు జద్దు హరిబాబు, గుమ్మళ్ల తాతారావు, ఇంటి ఆదినారాయణ, ఎంపీడీఓ ఎం.విశ్వనాథ్, గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిఆర్‌వి.బ్రహ్మం పాల్గొన్నారు.

**కె. పెంటపాడులో**

పెంటపాడు: మండలంలోని కె. పెంటపాడు గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసరి హైమావతి, పార్టీ అధ్యక్షులు కైగాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు అందించిన జగనన్నను ప్రతీ ఒక్కరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మేడపరెడ్డి బొమ్మినాయుడు, ఎంపీటీసీ సభ్యులు పొట్ల ఏడుకొండలు, ఏఎంసీ వైస్ చైర్మన్ చోడగిరి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

**9వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్**

తాడేపల్లిగూడెం అర్బన్ : స్థానిక 9వ వార్డులో ×వై నీడ్స్ ఏపి జగన్₹₹ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గుండుబోగుల నాగు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం అనంతరం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ అవసరం ఉందని పలువురు నాయకులు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు పాల్గొన్నారు.

### 16లోగా అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

తణుకు టౌన్: తణుకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులకు ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారిణి ఎంబీఎస్ ప్రయోదిని కుమారి తెలిపారు. తణుకు పట్టణంలోని 5వ వార్డు అరుంధతీయ పేటలో గల కార్యకర్త పోస్టు ఎస్సీల కేటగిరీ అభ్యర్థులకు, తణుకు మండలం మహాలక్ష్మీ చెరువు గ్రామంలో కార్యకర్త పోస్టు ఓపెన్ కేటగిరీ అభ్యర్థులకు, ఇరగవరం మండలం రేలంగి గ్రామంలోని 4వ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త పోస్టు బీసీ ఏ కేటగిరీకి, గమళ్లపాలెం ఓపెన్ అభ్యర్థులకు, సూరంపూడి 2 పోస్టు ఓపెన్ అభ్యర్థులకు, కేఏ పర్రులోని 1వ కేంద్రం పోస్టు బీసీ ఏ అభ్యర్థులకు, అత్తిలి మండలం కేఎస్ గట్టు పోస్టు ఓపెన్ పీహెచ్ అభ్యర్థులకు, స్కిన్నెర పురం కేంద్రం ఓపెన్ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు, సోమరాజు పేట 8వ వార్డులోని పోస్టును బీసీ డీ అభ్యర్థులకు కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ధృవీకరణ పత్రాల నకళ్లతో జత చేసి ఈనెల 16వ తేదీ సాయంత్రం 5 గంటలోగా పోస్టులో గానీ, తణుకు వెంకటేశ్వర థియేటర్ ఎదుట గల ఐసీడీఎస్ కార్యాలయంలో స్వయంగా గానీ అందజేయాలని సూచించారు.

### ఒత్తిడి లేకుండా ఉత్తమ ఫలితాలు సాధించాలి



అవగాహన కల్పిస్తున్న రాధా పుష్పావతి

అత్తిలి: విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా సమర్థవంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని మానవత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి సూచించారు. మానవత అత్తిలి శాఖ ఆధ్వర్యాన బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల, అత్తిలి ఎస్వీఎస్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం కెరీర్ గైడెన్స్, నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అత్తిలి మానవత చైర్మన్ ఆనాల ఆదినారాయణ, అధ్యక్షుడు బోడపాటి సూర్యచంద్రరావు, బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్‌సీఎం దత్, మానవత కార్యదర్శి కొరిపల్లి హరి, కన్వీనర్ తోట సుబ్బారావు, కోశాధికారి కేవీ రామారావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాల్సిందే..

అగ్నిమాపక అధికారి అజయ్‌కుమార్



అజయ్‌కుమార్

తణుకు: దీపావళి పురస్కరించుకుని తణుకు అగ్నిమాపక కేంద్రం పరిధిలో బాణసంచా విక్రయించుకునేందుకు మొత్తం 73 మందికి తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేసినట్లు తణుకు అగ్నిమాపక అధికారి ఐ.అజయ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే 12 మంది హోల్ సేల్ లైసెన్సులు కలిగి ఉన్నట్లు చెప్పారు. శనివారం ఆయన సాక్షితో మాట్లాడారు. తణుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 50 మందికి తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేయగా, ఇరగవరం మండలంలో 10, దువ్వలో 7, వేల్పూరులో 6 చొప్పున లైసెన్సులు ఇచ్చినట్లు చెప్పారు. వీరంతా కేవలం మూడు రోజులు మాత్రమే బాణసంచా విక్రయించుకునేందుకు అనుమతి ఉందన్నారు. ముఖ్యంగా దుకాణాలు మానవ నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని, ఆవరణలో కనీసం 9 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగి ఉండాలన్నారు. బాణ



తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు

సంచా ఉంచే ప్రాంతాన్ని కేవలం అమ్మకాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. ఒక దుకాణం నుంచి మరో దుకాణానికి కనీసం మూడు మీటర్లు దూరం ఉంచాలని షాపుల్లో 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన పిల్లలను నియమించకూడదని చెప్పారు. ఒక్కో షాపు వద్ద రెండు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌లను ఏర్పాటు చేయాలని 200 లీటర్లు సామర్థ్యం కలిగిన వాటర్ టిన్నులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని అజయ్‌కుమార్ హెచ్చరించారు.

## సామాజిక సాధికార బస్సు యాత్ర ఏర్పాట్ల పరిశీలన



తణుకు రాష్ట్రపతి రోడ్డును పరిశీలిస్తున్న సుబ్బారావు తదితరులు

తణుకు అర్బన్: ఈనెల 18వ తేదీన తణుకులో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్ర సభాస్థలి కోసం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ శ్రేణులు శుక్రవారం పరిశీలించారు. తణుకు రాష్ట్రపతి రోడ్డులోని పాత పోస్టాఫీసు రోడ్డు నుంచి నరేంద్ర సెంటర్ వరకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఈనెల 18వ తేదీన తణుకులో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అధ్యక్షతన జరుగుతుందని చెప్పారు. మంత్రి కారుమూరి ఆదేశాల మేరకు బస్సుయాత్ర నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించామని చెప్పారు. బస్సు యాత్ర ప్రాంతం ధృవీకరిచడంతో పాటు ఆ ప్రాంతంలో చేయాల్సిన సౌకర్యాలు, సభకు అధిక సంఖ్యలో వచ్చే ప్రజలకు ఏర్పాట్లపై చర్చించినట్లు వివరించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీప్రసాద్, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, గంజి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ నిర్మాణాలు వేగవంతం చేయాలి



కె. పెంటపాడులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

పెంటపాడు: మండలంలో ఇంకా నిర్మాణాలు ప్రారంభించని జగనన్న హౌసింగ్ లేవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆర్డీఓ చిన్నయ, హౌసింగ్ డీఈ ప్రసాద్‌లు పేర్కొన్నారు. హౌసింగ్ డే పురస్కరించుకొని శుక్రవారం పలు గ్రామాల్లోని జగనన్న కాలనీలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివరామకృష్ణ, వర్కు ఇన్‌స్పెక్టర్‌లు జయరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

**నవాబుపాలెంలో..**

తాడేపల్లిగూడెం రూరల్: గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని తాడేపల్లిగూడెం ఆర్డీఓ కె.చెన్నయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపాలెం గ్రామంలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. సమావేశంలో హౌసింగ్ డీఈ కేవీవీఎస్ ప్రసాద్, ఏఈ వైవి.వెంకట్రావు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ

ఇరగవరం: మండలంలోని ఇరగవరం-2 సచివాలయ పరిధి యర్రాయిచెరువు పంచాయతీలో సంక్షేమ పథకాల బోర్డులను శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు పాలా సత్యనారాయణ ఆవిష్కరించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత నాలుగున్నర సంత్సరాల పరిపాలనలో ప్రభుత్వం గ్రామ ప్రజలకు, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు వివరించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు గ్రామంలోని కుటుంబాలు వద్దకు వెళ్ళి పథకాల లబ్ధి, వివరాలు తెలిజేయాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీపీ అవివేలు మంగతాయారు, ఎంపీడీవో ఎ.శ్రీనివాస్, ఎంపీటీసీలు పాలా పాలేశ్వరరావు, మంగెన రామానాయుడు, జుత్తిగ రాజేశ్వరి, కె.ఇల్లిందలపర్రు, ఇరగవరం సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకుల శ్రీనివాస్, ఈవోపీఆర్డీ నర్సింహామూర్తి, అధికారులు, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, గ్రేడ్-1 ,5 కార్యదర్శులు జి.ప్రసాదరావు, పి.స్వాతి ప్రసన్న, నాయకులు పాల్గొన్నారు.

## బాలోత్సవ్ నిర్వహణపై సమావేశం

తణుకు: బాలబాలికల్లో దాగి ఉన్న ప్రతిభ సామర్థ్యాల ప్రదర్శనకు బాలోత్సవాలు తోడ్పడాలని ప్రగతి కాలేజీ డైరెక్టర్ ఎంఎస్ఆర్ ఆంజనేయులు (ప్రగతి రాజా) అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోంలో శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బాలోత్సవ్ సన్నాహక సమావేశం పి.దక్షిణామూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల పట్ల ఉండే ఆసక్తిని ప్రోత్సహించడానికి విద్యా, సాంస్కృతిక అంశాల్లో పోటీలు నిర్వహించడానికి బాలోత్సవాలు నిర్వహించాలనుకోవడం అభినందనీయమన్నారు. శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు దక్షిణామూర్తి, పీఎల్ నర్సింహరావు మాట్లాడుతూ డిసెంబరు 16, 17 తేదీల్లో ఈ బాలోత్సవ్ నిర్వహించడానికి స్వచ్ఛంద, సేవా, సామాజిక సంస్థలు, విద్యాసంస్థలు భాగస్వామ్యం అందించాలని కోరారు. సమావేశంలో బాలోత్సవ్ లోగోను ఆవిష్కరించారు.

## ప్రతి రక్తదాత ప్రాణదాతే

తాడేపల్లిగూడెం: రక్తదానం చేసే ప్రతి రక్తదాత ప్రాణదాతతో సమానమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకరరెడ్డి అన్నారు. నిట్‌లోని రవీంద్ర కళా భారతి ఆడిటోరియంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దినేష్ శంకర రెడ్డి మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారని చెప్పారు. డాక్టర్ ఎస్.జయరామ్, వైద్యురాలు పావని ఆధ్వర్యంలో 210 మంది విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్త దానం చేసిన వారికి హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ అధికారులు హ్యాండ్ బ్యాగ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీవీ సురేష్ కుమార్, ఆచార్యులు సందీప్, బ్యాంక్ గూడెం బ్రాంచ్ మేనేజర్ వెంకట్రాజు, ప్రసాద్, రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రహదారి పనులు



మరమ్మతులు చేసుకుంటున్న దృశ్యం

పెంటపాడు: అత్తిలి-అలంపురం ఆర్అండ్‌బీ రోడ్డు కొండేపాడు వద్ద పాడైంది. ఈ విషయాన్ని గ్రహించిన కొండేపాడు గ్రామ వైఎస్సార్ పార్టీ నాయకులు, వెంకయ్యకాలువ వద్ద ఉన్న ఆటో యూనియన్ సభ్యులు చందాలు వేసుకుని శుక్రవారం జేసీబీ సాయంతో కొంత మేర రహదారి గోతులు పూడ్చారు. మెరక పల్లాలను సరిచేశారు. ఈ విషయాన్ని స్థానిక ఆర్అండ్‌బీ అధికారులకు సమాచారం అందించారు. కాగా త్వరలో ఈ రోడ్డు వేసేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అంతవరకు గోతులను గ్రామస్తులు సరిచేసుకోవడంతో ఈ విషయం తెలుసుకొన్న పార్టీ యువనాయకులు కొట్టు విశాల్ ప్రత్యేకంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో బిట్రా రామకృష్ణ, పిల్లి శ్రీను, నందివాడ సుబ్బారావుపాలా గణపతి, మద్రే కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

తణుకు అర్బన్: తణుకు ఆర్టీసీ డిపోలో శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో ఇన్‌చార్జ్ మేనేజరు ఏలూరి సత్యనారాయణమూర్తి తెలిపారు. డిపో పరిధిలోని బస్సు రూట్లకు సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదులు ఫోన్ నంబరు 99592 25488కు తెలియజేయాలని కోరారు.